క్లుప్తంగా

సమ్మర్ క్యాంప్ ప్రారంభం



సమ్మర్ క్యాంపు ప్రారంభిస్తున్న సభ్యులు

మంచిర్యాలటౌన్: వనితా వాక్కు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆడపిల్లలు, మహిళల రక్షణ సాధికారిత దిశలో భాగంగా ఆదివారం సమ్మర్ క్యాంపును జిల్లా కేంద్రంలోని సెవెన్ హిల్స్ హైస్కూల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలను శారీరకంగా, మానసికంగా ధృడంగా చేసేందుకు యోగా, మెడిటేషన్, కరాటే, మానసిక వికాస తరగతులు, కర్రసాము వంటి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించామని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ 60రోజుల పాటు ఉంటుందని, ఎవరైనా వీటిని నేర్చుకునేందుకు రావచ్చని వనితావాక్కు ఫౌండర్ రంగు వేణుకుమార్ తెలిపారు. కార్యక్రమంలో సెవెన్ హిల్స్ హైస్కూల్ వ్యవస్థాపకులు గోనె భాగ్యలక్ష్మి, కనపర్తి రమేశ్, సునిత కుర్మ, కవిత, మంజుల, చంద్రకళ, గీత దేవి, చంద న, తిరుమల, భవాని, అవంతి, సుజాత, సునిత, పూనమ్, మాధురి, అనిత పాల్గొన్నారు.

అలరించిన కవి సమ్మేళనం

మంచిర్యాలఅర్బన్: స్థానిక రిమ్స్ కళాశాలలో సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనం అలరించింది. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని తమ కవితలను వినిపించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు వామన్‌రావు, ప్రధాన కార్యదర్శి కవులు, రచయితలు మలయశ్రీ, సుగుణాకర్, మోహన్‌రావు, సంతోష్‌కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి'



మాట్లాడుతున్న చంద్రశేఖర్

భీమిని: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదని బెల్లంపల్లి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి రామగుడు లక్ష్మణ్ అన్నారు. కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్, దాంపూర్, జజ్జరవెల్లి, కొత్తపల్లి, రెబ్బెన, ముత్తాపూర్, కన్నెపల్లి, కుర్మగూడం గ్రామాల్లో ఆదివారం ప్రజాపోరు యాత్ర నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలు పంచుతూ, హామీలు ఇస్తూ నెరవేర్చడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రవి, లక్ష్మీనారాయణ, రాజేశ్వర్‌రావు, పోశన్న, లక్ష్మణ్, సన్నిగౌడ్, రవీందర్, మహేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

సాక్షి సినిమాలు



మంచిర్యాల
శ్రీనివాస : దసరా
వెంకటేశ్వర : రుద్రుడు
జెమిని సినిమా స్క్రీన్ 1 : కిసీకా భాయ్ కిసీకా జాన్/దసరా
జెమిని సినిమా స్క్రీన్ 2 : విరూపాక్ష/శాకుంతలం/బలగం
లక్సెట్టిపేట
మహానంద : విరూపాక్ష
జన్నారం
రాఘవేంద్ర : విరూపాక్ష
చెన్నూర్
శ్రీశ్రీనివాస : విరూపాక్ష
బెల్లంపల్లి
రామకృష్ణ : శాకుంతలం
బాలాజీ : విరూపాక్ష
సీసీసీ
దేవి : మీటర్
తిరుమల : రుద్రుడు
జన్నారం
రాఘవేంద్ర : విరూపాక్ష

- మంచిర్యాలటౌన్

కంకర పరిచి కాలయాపన



బెల్లంపల్లి: స్థానిక సింగరేణి కాలనీల్లో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. రాంమందిర్‌ఏరియా, స్టేషన్ రోడ్ కాలనీ, ఏఎంసీ ఏరియా తదితర ప్రాంతాల్లో బీటీరోడ్ల కోసం ప్రతిపాదనలు చేసి పనులు ప్రారంభించారు. ఇందులో భాగంగా కంకర పరిచి బీటీ వేయకుండా కాలయాపన చేస్తుండటంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయా ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంకర్‌పై నడవలేకపోతున్నామని, బైక్‌లు పంక్చర్ అవుతున్నాయని చెబుతున్నారు. పనులు ప్రారంభించి నెల రోజులు గడిచినా బీటీ వేయకపోవడంతో విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి సివిల్ విభాగం పర్యవేక్షణలో జరుగుతున్న రోడ్లను ఇప్పటికైనా జాప్యం చేయకుండా వెంటనే బీటీ వేయించి పూర్తి చేయించాలని కార్మిక ప్రాంతాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రాళ్లుతేలి.. గుంతలమయమై

దండేపల్లి: మండలంలోని తాళ్లపేట సమీపంలో రాజుగూడ నుంచి కుంటలగూడకట్టకు వెళ్లే రోడ్డు మొత్తం రాళ్లు తేలి, గుంతలమయంగా మారింది. దీంతో రోడ్డు గుండా వెళ్లే వారికి నడక నరకప్రాయాన్ని తలపిస్తుంది. ఏళ్ల క్రితం నిర్మించిన, మెటల్ రోడ్డుకు ఎలాంటి మరమ్మతు చేపట్టకపోవడంతో, మొరం కొట్టుకుపోయి రాళ్లు తేలాయి. పైగా అడుగడుగునా గుంతలు పడటంతో వాహనదారులు, పాదాచారులు అనేక అవస్థలు పడుతున్నారు. రోడ్డుకు మరమ్మతు లేదా బీటీ వేయాలని స్థానికులు కోరుతున్నారు.



ఆస్పత్రిలో తాగునీరేది?



నీళ్లు రాక నిరుపయోగంగా నల్లాలు



వృథాగా మూలన పడి ఉన్న ఫ్రిజ్

నెన్నెల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాగునీరు లేక రోగులు వెంట వచ్చే సహాయకులతో పాటు సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజులుగా మధ్యాహ్న సమయంలో సూర్యుడు విశ్వరూపం దాల్చడంతో, గొంతు తడుపుకునేందుకు నరకయాతన పడుతున్నారు. ఆస్పత్రిలో తాగునీరు అందుబాటులో లేకపోవడంతో పీహెచ్‌సీకి వచ్చిన రోగులు, ఎండలో కిలోమీటర్ దూరం గ్రామంలోకి వెళ్లి షాపుల్లో రూ.20చెల్లించి వాటర్‌బాటిళ్లు కొనుగోలు చేయాల్సి రాగా, సిబ్బంది ఇంటి నుంచే వాటర్ బాటిళ్లు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రిలో ఉన్న వాటర్‌ఫ్రిజ్ చెడిపోయి రెండేళ్లు అవుతున్నా, మరమ్మతు చేయించకపోవడంతో మూలనపడింది. ఇప్పటికైనా అభివద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి, ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఫర్నిచర్ కొరత తీర్చడంతో పాటు వేసవిలో రోగుల దాహం తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సూచికలే.. ప్రమాదకరంగా



కోటపల్లి: మండలంలోని పార్‌పల్లి నుంచి 63వ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన ప్రమాద సూచికలు పడిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో ఎర్రాయిపేట గ్రామానికి సమీపంలో పడి ఉన్న ప్రమాద సూచికను ఢీ కొని మహారాష్ట్రకు చెందిన వ్యక్తి తీవ్ర గాయాలపాలై మరణించాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాద సూచికలు సరిచేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డుకు అడ్డంగా విరిగిపడ్డ చెట్టు

దండేపల్లి: మండలంలో ఆదివారం రాత్రి వీచిన గాలివానకు తాళ్లపేట వద్ద రోడ్డుకు అడ్డంగా చెట్టు విరిగిపడింది. పోలీసులు స్థానికుల సాయంతో పడిపోయిన చెట్టును తొలగించారు.



ఎండిన వృక్షాన్ని తొలగించరూ..!

నస్పూర్: పట్టణ పరిధిలోని సీసీసీ టౌన్‌షిప్ వద్ద గల పోస్టాఫీస్ పక్కన సింగరేణి కంపెనీ క్వార్టర్లో ఓ వక్షం వేరు మొదలు పూర్తిగా ఎండిపోయి ప్రమాదకరంగా మారింది. ఆ క్వార్టర్ ఆవరణలో ప్రతి నెలా అధికారులు లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తూ ఉంటారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి, ఎండిపోయిన ఆ వృక్షాన్ని తొలగించాలని పలువురు పట్టణ వాసులు కోరుతున్నారు.



కార్యకర్తలే పార్టీకి బలం, బలగం

- గ్రూపులకు తావులేకుండా పార్టీకోసం పని చేయాలి
- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే రేఖానాయక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేఖానాయక్

జన్నారం: పార్టీకి కార్యకర్తలే బలం, బలగం అని, గ్రూపులకు తావులేకుండా పనిచేసి, కలిసి కట్టుగా మరోసారి పార్టీని అధికారంలోకి తేవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. ఈ నెల 25న అన్ని మండల కేంద్రాల్లో పార్టీ జెండాలు ఎగురవేసి, ఖానాపూర్‌లో నిర్వహించే నియోజకవర్గ సమావేశానికి హాజరుకావాలని సూచించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకూ తెలియజేయాలని సూచించారు. యుద్ధం ఆసన్నమవుతుందని, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. పార్టీ గురించి, నియోజకవర్గం గురించి ఎవ్వరు విమర్శించినా వెంటనే కార్యకర్తలు, నాయకులు స్పందించి ఖండించాలని సూచించారు. ప్రతి మండలం నుంచి కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై నియోజకవర్గ కేంద్రంలో జరిగే సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గుర్రం రాజరాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రమేశ్, ప్రధాన కార్యదర్శి జనార్దన్, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్‌అలీఖాన్, సర్పంచులు జక్కు భూమేశ్, గంగాధర్, ఎంపీటీసీ రియాజోద్దీన్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం



చెన్నూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో...



తాండూర్‌లో దిష్టిబొమ్మ దహనం

తాండూర్: టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తా వద్ద బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు దహనం చేశారు. ఈటల రాజేందర్ ఆధారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని, బేషరతుగా రేవంత్‌రెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్ట శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరం దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్, యూత్‌కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు మోమిన్‌అలీ, బండి పోశం, రాంచందర్, కె.రవి, షేక్ అహ్మద్, భీమ లింగన్న, నాగలింగం, లక్ష్మణ్, రవి, తోట శ్రీనివాస్, స్వామి, పీక రవి తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్: రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పై చేసిన తప్పుడు ఆరోపణలను వెనక్కి తీసుకొని, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దాసరపు శ్రీనివాస్ అన్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై చేసిన వాఖ్యలను నిరసిస్తూ ఆదివారం బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెన్నూరి శ్రీధర్, చిన్నరాంరెడ్డి, రేగళ్ల భూషణ్‌శర్మ, పాతర్ల నాగరాజు, బుర్రకృష్ణ, బొడ్డు రాకేశ్, దుర్గం వెంకటస్వామి, లింగంపల్లి మహేశ్, సుమన్, ఎండీ ముత్తు, సుల్తాన్, కరీం, సిరాజ్‌లు పాల్గొన్నారు.

కాసిపేట: మండల కేంద్రంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈటల బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి రత్నం ప్రదీప్, యూత్‌కాంగ్రెస్ నాయకులు గుండా రాజ్‌కుమార్, సల్లూరి సునిల్‌కుమార్, భిక్షపతి, జాడి మల్లేష్, కమాలకర్, గోనె రాజన్న, రవిరాజా, వెంకటేష్ తదితరులున్నారు.

వినూత్నంగా వీఓఏల నిరసన



వేమనపల్లిలో మోకాళ్లపై నిరసన



భీమారంలో ఒంటి కాలుపై నిలబడి నిరసన

భీమారం: మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ఎదుట ఆదివారం ఒంటికాలుపై నిలబడి వీఓఏలు నిరసన వ్యక్తం చేశారు. ఇందులో మండల కమిటీ అధ్యక్షుడు సుధాకర్, వీఓఏలు పాల్గొన్నారు.

వేమనపల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వీఓఏలు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు ఈ నిరసన కొనసాగుతుందని వీఓఏల అధ్యక్ష, కార్యదర్శులు జిల్లపల్లి వెంకటి, రషీద అన్నారు. కార్యక్రమంలో వీఓఏలు ముత్తయ్య, రేణుక, రమాదేవి పాల్గొన్నారు.

గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

కాసిపేట: మండలంలోని కొండాపూర్‌లో ఆదివారం మోకు దెబ్బ మండల శాఖ ఆధ్వర్యంలో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. మండల కమిటీ సలహాదారులు ఈ.రాజయ్య, తాటిపాముల శంకరయ్య, నేరెళ్లి బుగ్గయ్య, పల్లె మల్లయ్య, బుర్ర లింగగౌడ్ మాట్లాడుతూ.. గౌడ కులస్తులంతా ఐకమత్యంతో సంఘాన్ని ముందుకు నడిపించి, సమస్యలు పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు.

'నియోజకవర్గ అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి'



మాట్లాడుతున్న నాయకులు

రామకృష్ణాపూర్: చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యే బాల్కసుమన్ శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందుగుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక విలేకరులతో ఆదివారం మాట్లాడుతూ.. చెన్నూర్ అభివృద్ధిని గత పాలకులు పట్టించుకోలేదని విమర్శిస్తున్నా, సుమన్ అసలు ఆయన ఏం చేశారో చెప్పాలన్నారు. ప్రతిపక్ష నాయకులను బాల్కసుమన్ బెదిరింపులకు గురిచేస్తున్నాడని, ఆయన బెదిరింపులకు బీజేపీ నాయకులెవరూ భయపడరన్నారు. నాయకులు మహంకాళి శ్రీనివాస్, అక్కల రమేష్, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చలివేంద్రాలు సద్వినియోగం చేసుకోండి



ప్రారంభిస్తున్న మాజీ మంత్రి బోడ జనార్దన్



చెన్నూర్ కొత్తబస్టాండ్ ప్రాంతంలో...

దండేపల్లి: మండలంలోని మేదరిపేటలో దండేపల్లి మండల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని క్లబ్ అధ్యక్షుడు సుగుణాకర్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజన్న, కోశాధికారి మల్లికార్జున్, ఉపాధ్యక్షుడు కిషన్, సభ్యులు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని లక్ష్మీ థియేటర్ చౌరస్తా వద్ద ఆదివారం కమ్మ సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహం వద్ద చలివేంద్రంను మాజీ మంత్రి బోడ జనార్దన్ ప్రారంభించారు. చలివేంద్రంలో తాగునీరు, మజ్జిగ పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు జగదీష్, మురళీధర్, వరప్రసాద్, శ్రీనివాసరావు, అర్జున్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సూరిబాబు, లక్ష్మీ నారాయణ, రాఘవేంద్ర పాల్గొన్నారు.

చెన్నూర్: వేసవి కాలంలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు పదేళ్లుగా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్సై మహేందర్ అన్నారు. కొత్త బస్టాండ్ ప్రాంతంలో గల ఓ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు బండారి లక్ష్మణ్, మద్ది వెంకటేశ్వర్, మంచాల బాపు, ఆర్ఎంపీ వైద్యులు రాజిరెడ్డి పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ శ్రేణులు

తాండూర్: కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం చేసిన చర్యకు ప్రతిచర్యగా, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్‌రెడ్డి, నీతులు వల్లించడం విడ్డూరంగా ఉందన్నారు. నీతి నిజాయతీ కలిగిన ప్రజానాయకుడు ఎమ్మెల్యే ఈటలను విమర్శించడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటేనని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మహీధర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పుల్గం తిరుపతి, కొయ్యల ఏమాజీ, నాయకులు కృష్ణదేవరాయలు, గోవర్ధన్, సుధీర్‌గౌడ్, విజయ్‌కుమార్, శేషగిరి, భరత్, విష్ణు కళ్యాణ్, ప్రదీప్, విగ్నేష్, బాలకృష్ణ, అరుణ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మల్లేష్

నెన్నెల: మండలంలోని చిన్నవెంకటాపూర్ గ్రామానికి చెందిన అరుకుటి శంకరమ్మకు మంజూరైన రూ.12వేలు, కొత్తూర్‌కు చెందిన దుగుట లక్ష్మీకి రూ.24వేల చెక్కులను పీఏసీఎస్ చైర్మన్ మేకల మల్లేష్, చిన్నవెంకటాపూర్ సర్పంచ్ శారద చెక్కులను ఆదివారం అందజేశారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ జెండా ఆవిష్కరణ



సోమగూడెంలో సేవాలాల్ జెండావిష్కరిస్తున్న నాయకులు

కాసిపేట: మండలంలోని సోమగూడెం(కె) సర్పంచ్ సఫాట్ శంకర్ ఆధ్వర్యంలో సోమగూడెం హైవే రోడ్డు దగ్గర సంత్‌సేవాలాల్ మహారాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గుడిపేట బెటాలియన్ డీఎస్పీ రఘునాథ్ చౌహాన్, కాసిపేట ఎస్సై గంగారాం, సేవాలాల్ దీక్ష గురువు లావుడ్య దుప్పానాయక్ హాజరయ్యారు. సేవాలాల్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మంచిర్యాల తండా నాయక్ లావుడ్య లోకేష్, సోమగూడెం తండా నాయకులు సఫాట్ చందు, రాయమల్లు, రాజు, అజ్మీర శ్రీనివాస్, లాకావత్ అంబాదాస్, దేవాపూర్ నాయకులు ధరావత్ కైలాస్, భుక్య చందులాల్, అజ్మీర భీమయ్య, లక్ష్మణ్, బాదావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆర్థికసాయం అందజేత

దండేపల్లి: మండలంలోని తాళ్లపేట గ్రామ పంచాయతీ పార్ట్‌టైం వర్కర్ బొల్లం రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. దీంతో ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సతీష్ ఆదివారం రూ.3వేల ఆర్థిక సాయం అందించారు.

మిత్రుని కుటుంబానికి చేయూత

దండేపల్లి: మండలంలోని గుడిరేవుకు చెందిన కాంతయ్య ఆరు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతడితో కలిసి దండేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1996–97ఎస్సెస్సీ బ్యాచ్ మిత్రులు అతడి కుటుంబానికి అండగా నిలిచారు. మిత్రులందరూ కలిసి రూ.35వేలు జమచేసి, కాంతయ్య కూతురు పేరున ఫిక్సుడ్ డిపాజిట్ చేసి ఆదివారం ఆ బాండును అందించారు.

టీడీపీలో పలువురి చేరిక

మందమర్రిరూరల్: మందమర్రి మండలంలోని సంఢ్రోన్‌పల్లికి చెందిన పలువురు ఆదివారం టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు సంజయ్‌కుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జక్కుల సమ్మయ్య, షరీఫా, సాగర్, అనంతలక్ష్మి, సంపత్, సంధ్య, సువర్ణ, శ్యాం, ప్రవీణ్, శేఖర్, రెహమత్, స్వామి తదితరులు ఉన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు

భీమిని: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారస్తులు ముందుకు రావాలని కన్నెపల్లి ఎస్సై నరేష్ అన్నారు. కన్నెపల్లి మండలంలోని జజ్జరవెల్లి, రెబ్బెన గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద ఆదివారం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

కమిటీ ఎన్నిక

కాసిపేట: మండల కేంద్రంలో ఆదివారం కాసిపేట గ్రామ మున్నూరుకాపు సంఘం కమిటీని మండలాధ్యక్షుడు అగ్గి సత్తయ్య పటేల్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పానగంటి తిరుపతి పటేల్, ఉపాధ్యక్షుడిగా ఉస్కెమల్ల బక్కయ్య, ప్రధానకార్యదర్శిగా సిద్ధం శంకర్, కోశాధికారిగా పానగంటి రాజేశంను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం జిల్లా సలహాదారు రౌతు సత్తయ్య, మండల ఉపాధ్యక్షుడు ఉస్కెమల్ల గోపాల్, గౌరవాధ్యక్షుడు తిరుపతి, శంకర్ తదితరులున్నారు.